
కీర్తనలు

# లక్ష్మీనరసింహస్వామి వారి మేలుకొలుపులు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు తైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

# శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామివారి మేలుకొలుపులు

గ్రంథకర్త:


యమ్. బలరామ శర్మ.

యాదగిరిగుట్ట.



1945

సికింద్రాబాద్, ఓరియంట్ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.



కాపీరైట్

24/9

# మేలుకొలుపులు

## మేలుకొలుపు 1 – (భూపాలరాగం)

శ్రీలక్ష్మీనాథాయ । శ్రితజనోద్ధారాయ । సింహస్వరూపాయా మేలుకో ॥నృసింహా॥

ఫాలాక్షవందిత । భక్తప్రసన్నాయ । బ్రహ్మేంద్రాది వినుతా మేలుకో ॥

సద్గుణాలంకార । సాగరగంభీర । సదయాత్మ సువిచారా మేలుకో ॥

దుర్గుణాది విముఖ । దుష్టదైత్యాంతక । దురిత వినాశనా మేలుకో ॥

గురుజనాశ్రిత రక్ష । కుజనాదిజన శిక్ష ; ఘనకౌస్తుభావక్షా మేలుకో ॥

యాదాద్రినాథాయ । యాధారభూతాయ । వేదాంత వేద్యాయ మేలుకో ॥

పరమపదవాసాయ । పండితసముదాయ ! భవరోగ హారణాయా మేలుకో ॥

## మేలుకొలుపు 2 – (భూపాల రాగం.)

మేలుకో యాదాద్రినాయక । మేలుకో జగదేకవీరా ,
మేలుకో కమలామనోహర । మేలుకొనుమయ్యా ॥శౌరీ॥

1 తెల్లవారెను దిశలుమారెను । నల్లనీ చీకటులు బోయెను ,
యెల్లభక్తులు దర్శనార్థము వేచియుండిరి దే ॥దేవా॥

2 చుక్కలన్నియు మాసిపోయెను। చక్కగా ప్రాగ్భాగమునరవి
సక్కి వెల్తురుజేయజొచ్చెను! నిద్ర మేల్కొనవే ॥శౌరి॥
3 మంగళావాయిద్యములు బల్। ముంగలనె మ్రోగింపబడె పు
ణ్యాంగనాలెల్లరును గూడియు పూజకొచ్చిరిదే ॥దేవా॥
4 కమలనాభ ముకుందయని నిన్। గాంచగా పట్నంపు వాసులు
శ్రమలకోర్చియు వచ్చినిల్చిరి! శౌరి మేల్కొనవే ॥దేవా॥

మేలుకొలుపు 3 – (భూపాల రాగం)

భువనమోహన లక్ష్మీనాథా పరాత్పర । కవిజన జీవనా మేలుకో ॥

సవన ప్రియా । భక్తజన మనోరంజిత । పవనాత్మజా వినుతా మేలుకో ॥

అఖిలాండకోటి బ్రహ్మాండనాయక మాదు । యఘము లడంపనూ మేలుకో॥

అఖిలాయాసములాను । తగ ద్రుంచీ । సుఖ మొసగే ఖగవాహనా శౌరీ మేలుకో ॥

మంగళప్రద నీదు । మహనీయమా మూర్తి । మరి గాంచా వచ్చీరీ మేలుకో ॥

శృంగారముగను పు।ణ్యాంగనాలెల్లా నిన్। స్తుతియింప బూనీరీ మేలుకో ॥

గోదాసమేతుడవై। మోదముతో బాహ్య। వీధూలు తిరుగాడా మేలుకో ॥

యాదావాంశజ యాదగిరివాస । సర్వేశ । వేదోద్ధారక శౌరీ మేలుకో ॥

మేలుకొలుపు 4 – (క్యామిక్)

యాదాచలపతిక మేలుకో । జగ। దాధారభూతమ మేలుకో॥
రాధారమణహరి మేలుకో। వేద। వేదాంతవేద్య హరి మేలుకో
దీనజనావన మేలుకో। దుష్ట। దానవాంతక శౌరి మేలుకో।
పరమదయాకర మేలుకో। భక్త। శరణాగతత్రాణ మేలుకో।
దురితవినాశన మేలుకో । ధర్మ। పరిపాలనాసక్త మేలుకో।
ప్రహ్లాదరంతూకా మేలుకో ! మాయ। ప్రయోగహారణాయ మే॥
దేవాదిదేవ హరి మేలుకో । భూరి। దివ్యప్రభావ హరి మే॥

మేలుకొలుపు 5 – (ఇంగ్లీషు వర్ను మెట్టు.)

మేలుకో హరి మేలుకో హరి మేలుకో । నిదుర మేలుకో॥
చాల తెల్లావారజొచ్చెను । చాలునిద్రా మేలుకో ॥మే॥
1 బాలభాస్కరుడట్టె ప్రాగ్దిశ । పట్టి యెక్కెను మేలుకో।
బాల్యాగం బారగించెడి। వేళఆయెను మేలుకో ॥ మే॥
2 పాలవారధిపైన బండెడి । భక్తవత్సల మేలుకో ।
కాలకర్మములెల్ల గాంచను । మాలికాధర మేలుకో ॥మే॥
3 నీలవర్ణశరీర । గోపికలోల । జాలమికేల మా ।
పాలిదైవము। కేలుమోడ్చెద। మేలుగూర్పగ మేలుకో ॥మే॥
4 మాలవిగ్రహా । దేవదేవ । ముకుంద మాధవ మేలుకో ।
యేల వింతగ । నిద్రబోదు విదేల । యాదగిరీశయో ॥మే॥

మేలుకొలుపు 6 – (భూపాల రాగం.)

మేలుకో యాదాచలేశ్వర । మేలుకో జ్వాలానృసింహా ।
మేలుకో భువనైకరంగా । మేలుకొనుమయ్యా ॥శౌరి॥

1 ఆలసించెడి వేళగాదుర । బాలభానుం డుదయమొందెరా ।
పాలు పితికెడి వేళ గోవుల । చాలునిక నిద్రా ॥నృహరి॥
2 వాసుదేవ ముకుంద యని పర। దేశవాసపు జనులు మిక్కిలి
గాసిజెందియు విసిగి మిమ్ముల । గాంచవచ్చిరిదే ॥నృహరి॥
3 వాసవాది మునీంద్రనుత ఆ।యాసముల బాపెదవటంచును
ఈశ మ్రొక్కులు దెచ్చినట్టి । దాసు లరుగరుగో ॥మే।

మేలుకొలుపు 7 – (కాయనే దోసకాయనే.)

మేలుకో శౌరి మేలుకో । యాదాచలేశ్వర మేలుకో ॥శౌరి॥
1 మేలుకో శ్రీలక్ష్మీరమణా । చాల తెల్లవారిపోయెను ।
కాలకృత్యములెల్ల దీర్చుక । పాలనముసేయుటకింకను ॥మే॥
2 పల్లవాధరులెల్లగూడియు । యుల్లములు రంజిల్ల స్వర్ణపు।
పళ్లెరంబులలోన హారతు। లెల్లగొనియిల్లిదిగొవచ్చిరి ॥మే॥
3 కరుణశాలివటంచుకొందరు। శరణుజెందియు మరలుకొని నిన్
విరివిగాదర్శించి। మొక్కులు। వరుసగానిచ్చుటకుదెచ్చిరి॥మే॥
4 భుక్తిముక్తిప్రదుడవటంచును। భక్తజన బాంధవుడటంచును
శక్తిపురుషా నిన్నుగోరియు। సేవజేయదలంచినారహా ॥మే॥
5 యాదగిరి కందరమునందున । సాదరముగా వెలసి భక్తుల।
యాదరింపుచునుండినావని । ఓ దయానిధి తెలసెగదె
బహు ॥మే॥

మేలుకొలుపు 8 – (చిన్నికృష్ణా తెల్లవారె)

రాధానాధా తెల్లవారె । బాధాపెట్టక లేవారా ।
బాధాపెట్టక లేవారా హరి । శ్రీధరనీదయ లేవారా ॥రా॥

1 తెల్లావారే నల్లానయ్యా । అల్లదె భానుడు పొడిచేరా ।
కల్లాగాదూ నామాకాయ। మెల్లా నీరసమాయేరా ॥రా॥
2 అల్లారూ ముద్దూలాసామీ । అల్లారీపాల్జేయకుమా ।
వల్లాగాదీనాటికి విడ్వు । మళ్ళిరా త్రిరి రాదటరా ॥ రా॥
3 పల్లావాధరులెల్లా విన్నను । పన్యాకాని నగిపోవారా ।
యెల్లావారలు లేచేవేళిది।నీ।కల్లాచీదర మాయుమురా ॥రా॥
యాదగిరి నరహరితోడు । వాదామాడక లేవారా ।
సాదాగానా మనవీవినీ । సాధారణముగ లేవారా ॥రా॥

మేలుకొలుపు 9 - (మంగాళాహారాతిదే.)

నిద్రా మేల్కొనుమో హరీ । లక్ష్మీనృహరీ ॥ని॥
1 నిద్రా మేల్కొను మిదే । నీకూ మ్రొక్కెదగాదే ।
చిద్రూప నీకీర్తి! సాదృశ్యమయ్యె నిల ॥ని॥
2 ఉదయార్క బింబంబు । ఉదయించు వేళాయె !
సదయహృదయ నిదుర । కిది యెదనుగాదిక ॥ని॥
3 కలకలమని పక్షి ! గణములెల్లను స్థాన !
ములను బాసియు చనెను । జలజనయన గనుము ॥ని॥
4 ఆరాధనముసేయు । వారు వచ్చియు మిమ్మూ్ర
జేరి హారతులను ! కోరీ వెలిగించిరీ ॥ని॥
5 పురహరవినుత కా।పురమాయె శ్రీయాద
గిరివరదా ! స్మరజనక ! స్మరియించెదను లేరా ॥ని॥

మేలుకొలుపు 10 - (భూపాలరాగం - ఆటతాళం)

మేలుకొను యాదాద్రిధామా । మేలుకొను తులసీసుధామా
మేలుకొను లక్ష్మీనృసింహా । మేలుకొనవే నరహరీ మేలుకో॥

మేలుకొను గోదాసమేతము । పూలపాన్పున బవ్వళించుట
చాలు నిదిగో తెల్లవారియు । చాలసేపాయెగ । పాలకడలి
శయన తూర్పున । భానుడుదయంబాయె గ్రేపుల। దోలం
కొని మేపుటకు నడవికి।బాలులరిగిరిరా ॥నరహరీ మేలుకో॥

1 సరసులందున । సరసముగ నా । సరసిజాప్తుని అరసినం
తనె । సరసిజంబుల్ । సరగునను బల్ । మురసివికసించెన్ ।
నిరుపమాంచిత । పరిమళంబును । గురియు పుష్పవనంబు
నందలి । పరమశాంతపు వాయువదిగో । బరగివీచెనురా ॥
నరహరీ మేలుకో ॥

2 నిదురలోకుము నిర్మలోదక । నదులుశారు ఘనంబుగన్నట
మది జలగముఖ మార్జనాదుల । కిదియె సయమమురా ।
ముదముతో స్వాములును నీస।న్నిధిలో పుష్కరిణీ నలిల
యుత । సదమలపు కలశముల నర్చన।కిదిగొ దెచ్చిరిరా ॥
నరహరీ మేలుకో ॥

3 విరివిగను నరవరులు తమ గో।పురసహిత మం।దిరమునకు
నిన్ । కరువుదీరగ నరయువలెనని । మురసి వచ్చిరిరా ।
మరువకను పా।మరముతోడుత । నిరతమును సద్।వరము
లొసగుచు । ధర సుజనబృం।దమును బ్రోచెటి । దొరవు లే
లేరా ॥నరహరీ మేలుకో॥

4 సరసిజోద్భవ । హరిహయార్చిత । సరసిజాయత । చరణా
యుగళా । గరుడవాహన । కరిసుపోషక । వరద లేలేరా ।
ధరణి గంగాపురి మరింగంటి । పరమవంశోద్భవుని కృష్ణుని
కరుణతో రక్షణము జేసెటి । హరిహరీ లేరా ॥ నరహరీ
మేలుకొనవే ॥

## మేలుకొలుపు 11 – (హారతిరాగం శ్రీరామచంద్ర)

తెల్లవారావచ్చె నిదురలేరా। యెల్లభక్తులొచ్చిరి మేలుకోరా॥ నల్లనయ్య లేవరా । తెల్లవారిపోయెరా । కల్లమాటలు గావురా । చల్లని కృప జల్లెటి శ్రీ । వల్లభ జగమెల్ల బ్రోవ ॥తె॥

1 ఆకసంబంత చీకటులు వాసె । వేకువజామంచు కోళ్ళు కూసె । వాకిళ్ళవిగో దీసిరీ । వాయిద్యములు మ్రోసిరీ । నీకూ సేవలు జేసిరీ । శ్రీకర సుగుణాకర । మము సాకెటి సాకారు డనుచు ॥తె॥

2 అర్చకస్వాము లరుదెంచె దేవా । స్వర్చితాకార దివ్య స్వభావా। త్యవిధులొనర్చిరీ। నీరాజనము లిచ్చిరీ। మెచ్చి వినుతు లొనర్చిరీ । అచ్యుత మీవత్సలమని హెచ్చరింప జొచ్చి రహోహో ॥తె॥

3 బాలభోగంపువేళాయె స్వామీ । బాలభానుం డుదయించె గనవేమీ । కాలముగుర్తింపవా । కండ్లుదెరచిచూడవా। శీలామింకను విడ్వరా । యేల జాలమేల నిదుర మేలుకో జ్వాలానృసింహ ॥తె॥

4 యాదశైలప్రధానుడవుగావే। వ్యాధులెల్లాను హతమార్చెదావె । వేదవేద్య లేవవే । వేడితి కరుణించవే । క్రోధమింకను మానవే । నీదరిబడి కోరితి । గదసాదర । యాదరముతోడ ॥తె॥

కావంగ దే యంచు కరమూలు మోడ్చినిన్ !
కావుమా మనిరీ బుధులు మేలుకో ॥ నృహరీ ॥

5 విష్ణుడ నీవాని వైష్ణవు లెల్లారు ।
నిష్ఠాతో పూజింతురి మేలుకో ।
అష్టాక్షరమంత్రి మాధిక్యముగ జేయు
ఆచార్యా లొచ్చిరీ మేలుకో ॥ నృహరీ ॥

6 మధుసూదనా శౌరీ మాయావినోద నీ ।
మహిమా గాంచగ వశమ మేలుకో ।
సదయ హృదయ మృదు పదమూలు భజియించ ।
అదనూగదె ముదితాత్మా మేలుకో ॥నృహరీ।

7 త్రివిక్రమా నిన్నూ దేవేంద్రులాదీగ
త్రిజగత్ప్రోషకుడంచు మేలుకో ।
ఓ చక్రపాణి యీ భూచక్రిమును
పరిపాలించేటి విక్రమ మేలుకో ॥ నృహరీ ।

8 వామన రూపుడవై । భూమినిమ్మని బలినీ ।
కామించి ద్రొక్కిన హరి మేలుకో ।
కోమల మృదుగాత్ర । గురుజనావళి మిత్ర ।
కువలయనేత్రూడా మేలుకో ॥ నృహరీ ॥

9 శ్రీధర నీదయ బీదల మీదను ।
రాదే మనుచుందూరు మేలుకో ।
బాధలు మాన్పటీ ప్రభుడవటంచు నిన్ !
యాదీ జేతురుగా దే మేలుకో ॥ నృహరీ ॥

10 హృషికేశా శుద్ధతత్వ జిజ్ఞాసులౌ ।
ఋషులు గుర్తింతురు నిన్ మేలుకో ।
మిషచే నీ సృష్టిని గల్పించుటే ధర్మాత్మ
విషయా సంసక్తా హరి మేలుకో ॥నృహరి॥

11 పద్మనాభ దీనబంధూవటంచూ నిన్
ప్రార్థించెదరు ఘనులు మేలుకో ।
పద్మప్రియా పరమ పావనుడని జనులు
ప్రస్తుతింతురు శౌరీ మేలుకో ॥ నృహరీ ॥

12 దామోదరా దుష్ట దైత్య విధ్వంసకా ।
దారిద్ర్య నాశన మేలుకో ।
కామాది రహిత నిష్కామయోగీంద్ర హృ
ద్వ్యామోహాభూతమ మేలుకో ॥నృహరీ॥

13 సంకర్షణా సర్వాలంకార సుందర ।
సంకట హరణా హరి మేలుకో ।
పంకజనేత్ర యకలంక శోభితగాత్ర ।
పంకజాసను వినుత మేలుకో ॥ నృహరీ ॥

14 వాసుదేవ శ్రీనివాస యోగాభ్యాసా
దాస జనావన మేలుకో ।
వాసవనుత పరమేశ సుప్రకాశ !
వసుదేవ నందనా మేలుకో ॥ నృహరీ ॥

15 ప్రద్యుమ్న మీవంటి ప్రత్యక్షదైవమీ ।
పృధ్వీయం దగుపడరు మేలుకో ।

సద్యోజాత మీదు జన్మాలు కడతేర్చ ।
నుద్భవించితివిచట మేలుకో । నృహరీ ॥

16 అనిరుద్ధుడనుచును వనిబూని స్వాములు ।
ఆదరణ జేతూరు మేలుకో ।
దినదినము సేవలు ఘనముగనొం దేటి ।
కనక కశ్యపహరణా మేలుకో ॥ నృహరీ ॥

17 పురుషోత్తమా మీకు నిరతమర్చనలూ బల్ ।
విరివిగ జరుగూను మేలుకో ।
నరహరి నీ కరుణా కొరకెదురుజూచేటి ।
పరమభక్తులు గలరు మేలుకో ॥ నృహరీ ॥

18 అధోక్షజా నిత్య మారగింపులు చాలా ।
అవుచుండుగడనయ్యా మేలుకో ।
ఓ దయానిధె బాలా భోగంపు వేళాయె ।
సాధుసజ్జనపోష మేలుకో ॥ నృహరీ ॥

19 నారసింహా మిమ్ము జేరవచ్చెడివారి ।
నేరాములెంచాక మేలుకో ।
కారుణ్యాసాగర కఠినంపుబాధల ।
కడతేర్చే (ఖండించే) స్వామివీ మేలుకో । నృహరీ

20 అచ్యుతు డని మదిలో మెచ్చి భక్తులు మొక్కూ ।
లిచ్చూటకు దెచ్చిరీ మేలుకో ।
మచ్చికతో మిమ్ము హెచ్చరింపుచు సత్య ।
రిత్రూడే యితడనిరీ మేలుకో ॥ నృహరీ ॥

21 జనార్దనా ! జన్మరహితా ! కారణభూతా !
జగదావనజీవన మేలుకో ।
జ్ఞానస్వరూప నిన్ గానావశమెవ్వరికి ।
మానీంద్రులకెదప్పా మేలుకో ॥ నృహరీ ॥

22 ఉపేంద్రా మా పరితాపంబులా బాపీ ।
చేపట్టి రక్షించా మేలుకో ।
ఓపికతో దూత పాపాసంఘములానూ ।
రూపు మాపగజేయ మేలుకో ॥ నృహరీ ॥

23 హరయే నరకాంతకా నిరతిశయానంద ।
గరుడవాహనగమన మేలుకో ।
ఉరువిక్రమోపేత పురుహూతవందిత ।
పురహారనుతచరితా మేలుకో ॥ నృహరీ ॥

24 శ్రీకృష్ణా బలరామస్వామీ కంసాంతకా ।
శిష్టాచారవిశేషా మేలుకో ।
శ్రీవైష్ణవాంశజ ! శ్రితజనోద్ధర ధీర !
శ్రీలక్ష్మీహృదయేశ మేలుకో ॥ నృహరీ ॥

25 అందమౌ కందర మందిరమందు పెం ।
పొందిన గుణనిధీ మేలుకో ।
ఇందిరతో భక్త బృందాముతో సేవ ।
లొందే పరమానందా మేలుకో ॥ నృహరీ ॥

26 కర్పూరాహారతులు నేర్పుతో స్త్రీలు స ।
మర్పించా దెచ్చిరీ మేలుకో ।
తూర్పున భానూడు తో చేటీ వేళా కం ।
దర్పజనక శౌరి మేలుకో ॥ నృహరీ ॥

27 మంగళవాయిద్యములు ముంగలన మ్రోగ ।
శృంగారాంచితవేషా మేలుకో ।
బంగారు కలశముల పానీయములు దెచ్చి ।
రంగా వేచిరి నీకై మేలుకో ॥ నృహరీ ॥

28 వేదావినోదన యాదరించెడి స ।
చ్చిదానందమయరూప మేలుకో ।
గోదాసమేతుడవై । వ్యాధూల హతమార్చే ।
గాధేయాధ్వరరక్షా మేలుకో ॥ నృహరీ ॥

29 గోవర్ధనోద్ధారా ! గోపీ మనోహారా ।
గోపాలాబాలాహారి మేలుకో ।
సాపేక్షగా యాదగిరియందు వెలసిన ।
యాపద్బాంధవుడీవే మేలుకో ॥ నృహరీ ॥

౬౦ శ్రీవత్సలాంఛనా! శ్రితపారిజాతమ !
శంఖచక్రాధర మేలుకో !
శ్రీవత్సగోత్రజోద్భవుడగు బలరామా !
శర్మాశ్రమ! బాలింపా! మేలుకో ॥

స ం పూ ర్ణ మ్

ఓం శాంతి శాంతి శాంతిః

మంగళమ్

(లా లి పా ట)

ఇందిరానాధ లాలీ । యాదగిరి । మందిరవిహార లాలీ ।
కందర్పజనకలాలీ । భక్తజన । వందితముకుంద లాలీ ॥ఇ॥

1 కరుణాకటాక్ష లాలీ । కరివరద । సరసగుణవచన లాలీ ।
సరసీరుహాక్ష లాలీ । జగదేక । గురుదేవదేవ లాలీ ॥ఇ॥

2 సత్యప్రకాశ లాలీ । విజ్ఞాన । సాధుస్వరూప లాలీ ।
నిత్యకల్యాణ లాలీ । నిఖిలాత్మ । నిగమాదివినుతలాలీ ॥ఇ॥

3 భక్తప్రపోష లాలీ । ప్రయోగ । బాధావిదూర లాలీ ।
శక్తిస్వరూప లాలీ । చిద్రూప । చిన్మయానంద లాలీ ॥ఇ॥

4 ప్రహ్లాదవరద లాలీ । పరమాత్మ । భవరోగహరణ లాలీ ।
గ్రహపీడనాశ లాలీ ॥ఇ॥

5 ఆద్యంతరహిత లాలీ । గోవింద । అప్రమేయాత్మ లాలీ ।
వేదాంతవేద్య లాలీ । విశ్వేశ । మాధవానంత లాలీ ॥ఇ॥

(మం గ ళ హా ర తి.)

శ్రీ యాదాచలవాసా మంగళం । శ్రితజనపరిపోష మంగళం ।
దేవదేవోత్తమ మంగళం । దివ్యస్వరూపక మంగళం ।
భక్తకల్పద్రుమ మంగళం । భవభయహరణహరి మంగళం ।
కమలామనోహర మంగళం । సుమహిత సుశరీర మంగళం ।
రాక్షసాంతకరమణ మంగళం । పక్షివాహన శౌరి మంగళం ।
పురహరనుతచరిత మంగళం । పూజనీయ దేవా మంగళం ।

శంఖచక్రాధార మంగళం । శ్రీవైష్ణవాంశజ మంగళం ।
మణిమయభూషణ మంగళం । మాధవ మమ్మేలు మంగళం ॥

(మంగళహారతి.)

పరాత్పరా పరేశ పరంధామ మంగళం ।
సురేంద్రమౌని వందితా సుఖాత్మ మంగళం ॥ప॥

1 అనాథనాథ రక్షకా । యనంత మంగళం ।
సనాతనా వినోదనా । సుధీర మంగళం ॥ప॥

2 అఖండ చిత్కళావిలాస । అనఘ మంగళం ।
అఘోర పాపనాశ । జగద్భరిత మంగళం ॥ప॥

3 అశేష దుఃఖరహిత । ఆదిదేవ మంగళం ।
విశేషగ్రహ వినాశ । విశ్వేశ మంగళం ॥ప॥

4 భక్తాంతరంగ పావనాంగ । ప్రభూ మంగళం ।
శక్తిస్వరూప యాదగిరీశ్వరా మంగళం ॥ప॥

(మురళీ మ్రోగింపరా మరల నొకసారి.)

మంగళం మధుసూదనా ॥ శృంగార విభూషణా ॥
మంగళాంగ సనాతనా । భంగవైరి సుపావనా ॥మం॥

1 ఇందీవర లేక్షణా । బృందారక రక్షణా ।
బంధీకృత వీక్షణా । భవరోగ విశిక్షణా ॥మం॥

2 జగదావనపాలనా । ఖగరాడ్ధ్వజవాహనా ।
నిగమాంతవినోదనా । పగయేల జనార్దనా ॥మం॥

3 యాదాచల శేఖరా । అధిక్య గుణాకరా ।
బాధాంతక భీకరా । భక్తాత్మ వశీకరా ॥మం॥

(హిందుస్థాని ముఖారి – ఏకతాళం.)

యాదగిరివాసా మంగాళం । సాధుజనపోష మంగాళం ।
మానితాకార మంగాళం । గానవిలోల మంగాళం ।
నిర్వికల్పాయా మంగాళం । నిగమవినుతాయా మంగాళం ।
గ్రహవినాశాయా మంగాళం । గరుడగమనాయ మంగాళం ।
పుణ్యపురుషాయా మంగాళం । పుష్పహారాయ మంగాళం ।
శంఖచక్రాయా మంగాళం । శాంతరూపాయ మంగాళం ।
ధర్మనేత్రాయా మంగాళం । దైత్యనాశాయ మంగాళం ।
భర్మచేలాయా మంగాళం । భక్తపాలాయ మంగాళం ।
నాగశయనాయా మంగాళం । రోగహరణాయ మంగాళం ।
సత్యవచనాయా మంగాళం । సార్వభౌమాయ మంగాళం ।
శ్రీనివాసాయా మంగాళం । చిత్ప్రకాశాయ మంగాళం ।
నారసింహాయా మంగాళం । నవ్యమకుటాయ మంగాళం ॥

(మంగళహారతి) నామం.

శ్రీహరి నీకిదె మంగళం । చేకొనుమయ్యా మంగళం ।
కాంచనచేల మంగళం । కామితవరద మంగళం ।

సుందరవిగ్రహ మంగళం । కందర్పజనక మంగళం !
పరమపవిత్ర మంగళం । భక్తవిభూషణ మంగళం ।
చిన్మయరూప మంగళం । శ్రీధరమాధవ మంగళం ।
నవమోహనాంగా మంగళం । నాగరాట్ఛయన మంగళం ।
కవిజనజీవన మంగళం । కమలామనోహర మంగళం ।
వరయాదగిరివాస మంగళం । వారిజలోచన మంగళం ।

సంపూర్ణమ్

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓరియన్ట్ ప్రెస్ - 6583 మార్కెట్టువీధి - సికింద్రాబాదు